# పంటలు పండించే భూములకే రైతు భరోసా

-సాగుకు యోగ్యం కానీ భూములను తొలగించండి

-యోగ్యం కాని భూములను వెంటనే గుర్తించాలి

-యాచారంలో అకస్మాత్తుగా తనిఖీ -జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్

-ఆర్డీవో అనంతరెడ్డి, తాసిల్దార్ అయ్యప్ప తో భూ రికార్డుల పరిశీలన





యాచారం శాసనసభ న్యూస్ ( జనవరి 17):. రైతులు వ్యవసాయం చేసి పండించిన పంటలకే రైతు భరోసా వర్తిస్తుందని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో అకస్మాత్తుగా ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి , ఏడి సుజాత, యాచారం తహసిల్దార్ అయ్యప్ప తో తనిఖీ నిర్వహించారు. రెవిన్యూ అధికారులతో భూ రికార్డులను పరిశీలించారు. సాగుకు యోగ్యం కానీ భూములను వెంటనే తొలగించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. యాచారం, మంచాలలో యోగ్యం కాని భూములు ఆర్డీవో అనంతరెడ్డిని గుర్తించాలని ఆమె సూచించారు. రాళ్లు ,రప్పలు, గుట్టలు, పామ్ ల్యాండ్, లేఅవుట్, ఇలాంటివి భూములు రైతు భరోసా వర్తించదని తెలిపారు. ఇప్పటికీ యాచారంలో ఆరు గ్రామాలలో(మేడిపల్లి, తాడిపర్తి ,నానక్ నగర్ ,కురుమిద్ద ,చౌదరిపల్లి) యోగ్యం కాని భూములను గుర్తించామని అడిషనల్ కలెక్టర్ కి యాచారం తాసిల్దార్ అయ్యప్ప తెలిపారు. మిగతా గ్రామాలు మూడు రోజులలో ఐడెంటిఫై చేస్తామని అడిషనల్ కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత, వ్యవసాయ మండల అధికారి రవీంద్రనాథ్, రెవిన్యూ అధికారులు రామకృష్ణ, మురళి, బాలాజీ, జంగయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సర్వే పారదర్శకంగా నిర్వహించాలి -ఎంపీడీవో నరేందర్ రెడ్డి

యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 17):. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాచారం, చింతపట్ల, గునుగల్ లో సర్వేను ఎంపీడివో పర్యవేక్షించారు. సర్వే పారదర్శకంగా ఉండాలని సెక్రటరీలకు, సిబ్బందికి సూచించారు. ఏలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సర్వే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు తిరుపతయ్య, రవికుమార్ రెడ్డి, కారోబార్ ఎన్ ఆర్ కృష్ణ, మస్కు శరణం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్.....

-యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..

-క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం.

-విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే తన లక్ష్యం...

-యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్

-క్రీడలతో శారీరక దారుఢ్యం, యువత మధ్య స్నేహభావం:దంటు జగదీశ్వర్.







మర్రిగూడ,శాసన సభ :యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.మర్రిగూడ మండల పరిధిలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. శుక్రవారం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు.

విజేతలకు మొదటి బహుమతి శ్రీరామ్ జట్టుకు రూ.25 వేలు, ద్వితీయ బహుమతిసాయిశ్వర్ జట్టుకు రూ.15 వేలతో పాటు తృతీయబహుమతి అభి జట్టుకు రూ. 10 వేల తో పాటు మెమెంటోల ను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం గల క్రీడాకారులకు కొదవలేదన్నారు. తరచూ పోటీలను నిర్వహించడం క్రీడాకారు ల్లోని నైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నా రు.

యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువు కోసం యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని తెలియజేశారు .రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందజేశారు.

దంటు జగదీశ్వర్ మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ దోహదం చేస్తుందని అన్నారు.

క్రీడారులను వెలికితిసేందుకు ఏర్పాటు ఈ టోర్నిని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, యువత మధ్య స్నేహభావం పెరుగుతాయన్నారు. యరగండ్లపల్లిలో సంతోష్ యాదవ్ టోర్ని నిర్వహించడం గొప్ప విషయమన్నారు.క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగి గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవా లన్నారు. నేటి గెలుపును భవిష్యత్తుకు బంగారు బాటలుగా మలుచుకోవాలని, అలాగే ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుంటూ గెలుపునకు ప్రయత్నం సాగించాలని ఆయన యువకులకు సూచించారు.

అనంతరం సంతోష్ యాదవ్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైనప్పటికీ యువతను నిరుత్సాహపరచకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ పెద్దలు సంతోష్ యాదవ్ ను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డా. రమణ, నాయకులు, క్రీడాకారులు,ఆర్గనైజర్ లు పాల్గొన్నారు.

